ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
మంగళవారం 27-1-2026 పేజీలు : 16

### ఆర్టీసీ బస్సు ప్రయాణం

# ఎంతో సురక్షితం

.- మేడారానికి మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది

.- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

.- గణపురంలో మేడారం బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే



గణపురం ప్రజాజ్యోతి జనవరి 27: ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగా ప్రయాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో పరకాల డిపో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడారం తాత్కాలిక డిపోలో

మిగతా 4లో...

# మోగిన నగారా



వరంగల్ : మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానున్నది. మూడురోజులపాటు అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. ఈనెల 30న సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరించి 31న వాటిని పరిశీలిస్తారు. పరిశీలన అనంతరం చెల్లుబాటు అయిన నామినేషన్ల వివరాలను ప్రకటించి, ఫిబ్రవరి 1న వాటిపై ఏమైనా అభ్యంతరాలుంటే స్వీకరిస్తారు. నామినేషన్లపై వచ్చిన అభ్యంతరాలను 2న పరిశీలించి పరిష్కరిస్తారు. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3న మధ్యాహ్నం 3 గంటల వరకు అవకాశం కల్పించారు. ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీలో ఉండే అభ్యర్థుల వివరాలను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్? నిర్వహిస్తారు. ఎక్కడైనా రీపోలింగ్ అవసరమైతే 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13 ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి పూర్తయిన వెంటనే ఫలితాలను వెల్లడిస్తారు. 14లోపు కార్పొరేషన్లలో మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపాలిటీల్లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేస్తారు. 16న మేయర్, డిప్యూటీ మేయర్, చైర్మన్, వైస్ చైర్మన్లు బాధ్యతలను స్వీకరిస్తారు.



### అగ్రంపాడు సమ్మక్క-సారలమ్మ

# జాతరకు సర్వం సిద్ధం

- వెలసిన దుకాణాలు - పటిష్ట పోలీస్ బందోబస్తు

- నేడు గద్దెల పైకి తల్లి రాక -పది లక్షల పైన భక్తులు దర్శించుకునే అవకాశం

ఆత్మకూరు, జనవరి 27 ( ప్రజాజ్యోతి): మినీ మేడారంగా పిలువబడే హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడు గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతరకు కమిటీ నిర్వాహకులు, అధికారులు సర్వం సిద్ధం చేశారు. గత జాతరకు 10 లక్షల వరకు భక్తులు వచ్చినట్టు ..

మిగతా 3లో...



# మహాత్మా గాంధీ పేరుతో రాజకీయం చేస్తే సహించేది లేదు

**బిజెపి మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజు గౌడ్**



**టేకుమట్ల జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్:** పేద ప్రజలకు మేలు చేయడమే ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యం లోని కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని బీజేపీ మండల అధ్యక్షులు గుర్రపు నాగరాజుగౌడ్. అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ?గుర్రపు నాగరాజుగౌడ్ విలేకరులతో మాట్లాడాతుఉపాధి హామీ పథకం లో చాలా లోటుపాట్లు ఉన్నాయని వాటిని సవరించకపోవడం వల్ల పథకం నీరుగారి పోతుందని అన్నారు.100 రోజుల గ్యారంటీ తో పనులు చేయాలని చట్టంలో ఉన్నా కూడా అమలు పరచడం లో స్థానిక ప్రభుత్వాలు నిర్లక్ష్యంవహిస్తున్నాయని అన్నారు.పనులు చేసిన కూలీలకు సరైన సమయానికి డబ్బులు చెల్లించకపోవడం పై జవాబుదారీతనం లేదనిఅన్నారు.వ్యవసాయ పనులున్న సమయం లో ఉపాధి పనులు చేయడం వల్ల కూలీలకు మరియు రైతులకు చాలా ఇబ్బందులుజరుగుతున్నప్పటికి ఈ విషయం పై గతంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో యుపిఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడం తో ప్రజలకు ఇబ్బందిగా మారిందనిఅన్నారు.ఈ సమస్య లపై దృష్టి సారించిన నరేంద్రమోదీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని సవరణచేయాల్సి వచ్చిందని తెలిపారు. 100 రోజుల నుండి 125 రోజులకు పనులు కల్పించడం,అట్టి పనులకుసంబందించిన కూలీల డబ్బులను కూడా సరైన సమయం లో చెల్లించేలా చట్టసవరణ చేశారని అన్నారు.మహాత్మా గాంధీ పేరుతో రాజకీయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు.నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం స్వచ్ భారత్ లాంటి పథకాలకు మహాత్మా గాందీ పేరు పెట్టిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని అన్నారు.రోజువారీ కూలీపై ఆదారపడి పనిచేసుకునే కూలీలకు న్యాయం చేసేవిధంగా వికసిత్ భారత్ లో భాగంగా వీబీ రామ్ జీ గా మార్చిడి చేయడం జరిగింది కానీ గ్రామీన్ పథకం పై తప్పుడు ప్రచారం చేయవద్దని సూచించారు.ఈ పథకం పై విస్తృతమైన ప్రచారంచేయాల్సిన బాధ్యత బీజేపీ కార్యకర్తలు పై కూడా ఉన్నదని అన్నారు.

# విద్యార్థుల ఫోటోలతో క్యాలెండర్ ఆవిష్కరణ



**టేకుమట్ల జనవరి 27 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలం రాఘవరెడ్డిపేట గ్రామం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల ఫోటోలతో ఉన్న 2026 క్యాలెండర్ ను ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్గం రమేష్ ఆధ్వర్యంలో ముద్రింప చేయబడిన విద్యార్థుల క్యాలెండర్ ను గ్రామ సర్పంచ్ వంగ మమత శ్రీధర్ గౌడ్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించినారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించే చిత్రాలతో రూపొందించివిద్యార్థులసృజనాత్మకతను ప్రోత్సహించే విధంగా రూపొందించిన ఈ క్యాలెండర్ ఎంతో అభినందనీయమని తెలిపారు.అలాగే భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి,విద్యార్థులకు అవసరమైన తగిన ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జడ్.పి.హెచ్.ఎస్ రాఘవరెడ్డిపేట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బిజిగిరి హరికృష్ణ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ,అంగన్వాడీ ఉపాధ్యాయులు వనమాల,నిర్మల మరియు ఆయాలు, గ్రామపంచాయతీ కార్యదర్శి,ఉప సర్పంచ్ గుమ్మడి నిర్మల,వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యాకంభ్రం కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పరామర్శించి

ఫౌండేషన్ ఆధ్వర్యంలో50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ మరియు 2000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఎస్ ఆర్ ఆర్ అలాగే వంగ బంధాల కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం నూనె క్యాను ను 2వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన.ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, గజావెల్లి ప్రసాద్, పరుపాటి రవీందర్ రెడ్డి, ఐత రామ్ చందర్, గబ్బేట కొమురయ్య, కోలా సంపత్, సంకినేని



ఎల్లస్వామి, శివమణి, ఐత రవి స్థానిక నాయకులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీ పర్పస్ వర్కర్ కుటుంబాన్ని పరామర్శించిన

**సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్**



**నల్లబెల్లి, జనవరి 27(ప్రజాజ్యోతి):**నల్లబెల్లి గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్గా పనిచేస్తున్న గజ్జి స్వప్న బావ యాకోబు ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉప సర్పంచ్ గుమ్మడి వేణు వార్డు సభ్యులు మంగళవారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.యాకోబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. యాకోబు మృతి ఆ కుటుంబానికి తీరని లోటని, విచారకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెబుతూ, మానవతా దృక్పథంతో తక్షణ సహాయంగా 1క్వింటా బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పరికి రమ కొర్నెలు, కనకం నవీన్, ముస్కె చైతన్య భరత్, సామల లలిత రాజు, పెద్దబోయిన రాజన్న, బుస రాజేశ్వరి లచ్చన్న, పిట్టల సంధ్యారాణి ప్రవీణ్, దండు ప్రవాని నరేష్, నాగెల్లి అనిల్, మాసంపల్లి అఖిల్, మామిడి వేణు గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన

**-మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్**

**నర్సంపేట జనవరి 27 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట భారతీయ జనతా పార్టీకి చెందిన తాజా మాజీ కౌన్సిలర్ బోడ గోల్యా నాయక్ తో పాటు టీడీపీ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు బూరగొని సారయ్య ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు..ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండి భారతి-రమేష్, గంధం నరేందర్,10వ వార్డు



అధ్యక్షులు కొలువుల వెంకటేశ్వర్లు, గోపు మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:** గణపురం మండల కేంద్రానికి చెందిన రేపాక రాజేందర్ తెలంగాణ



రాష్ట్ర వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు రాజేందర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలు మల్లు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఎంతో కాలంగా వడ్డెర సంక్షేమం కోసం కృషి చేస్తున్న రాజేందర్ ను నియమించినట్లు ఆయన తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ఆయిలు మల్లుకు వడ్డెర కుటుంబ సభ్యులకు రాజేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా ప్రభుత్వంలో అంగన్వాడి కేంద్రాలు బలోపేతం

**సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్**

**ఒకటవ అంగన్వాడి కేంద్రంలో ఘనంగా జన్మదిన వేడుకలు**

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27 :** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే అంగన్వాడీ కేంద్రాలు బలోపేతమయ్యాయని గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలోని ఒకటవ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ ఆదిముల్ల దేవకమ్మ ఆధ్వర్యంలో చిన్నారులకు జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సర్పంచ్ రాధిక శ్రీనివాస్ మాట్లాడుతూ తల్లులు ,గర్భిణులు అంగన్వాడి



కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా చిన్నారులను అంగన్వాడి కేంద్రానికి తీసుకురావాలని ఈ సందర్భంగా సర్పంచ్ అన్నారు. అనంతరం చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తల్లులు గర్భిణులు పాల్గొన్నారు.

# అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతరకు సర్వం సిద్ధం

**- వెలసిన దుకాణాలు - పటిష్ట పోలీస్ బందోబస్తు**

**-నేడు గద్దెల పైకి తల్లి రాక -పది లక్షల పైన భక్తులు దర్శించుకునే అవకాశం**





**ఆత్మకూరు, జనవరి 27 ( ప్రజాజ్యోతి):**
మినీ మేడారంగా పిలువబడే హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడు గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతరకు కమిటీ నిర్వాహకులు, అధికారులు సర్వం సిద్ధం చేశారు. గత జాతరకు 10 లక్షల వరకు భక్తులు వచ్చినట్టు అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఈ సంవత్సరం అంతకుమించి భక్తులు వచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనాలు వేస్తున్నారు. అగ్రంప్పాడు జాతర విషయంలో భక్తులకు గొప్ప నమ్మకం ఉంది. కోరిన కోరికలు తీర్చే తల్లులుగా అగ్రంపాడులో వెలిశారని భక్తుల్లో భారీ నమ్మకం ఉంది. అంతేకాకుండా అగ్రంపాడు సమ్మక్క సారలమ్మ జాతర 'రాగపురం' గా పిలవబడే ప్రస్తుత అగ్రంపాడు సమ్మక్క తల్లిగారి గ్రామంగా చరిత్రలో ఉంది. ఈ కారణంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది భక్తులు ఇక్కడికి తరలివచ్చే అవకాశం ఉంది. అందుకు ప్రభుత్వం తరపున అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. జాతర ప్రాంగణం అంతా ఎటు 5 కిలోమీటర్ల వరకు దుకాణాలు, పార్కింగ్ ప్రదేశాలతో సందడి వాతావరణం నెలకొంది. గ్రామదేవతల జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు గ్రామస్తులు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ప్రాంగణం పరిశుభ్రత, త్రాగునీరు, విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు చేశారు. అలాగే భక్తుల రాకపోకలకు అనుకూలంగా రహదారుల మరమ్మత్తులు, పార్కింగ్ సౌకర్యాలు కల్పించారు. జాతర సందర్భంగా భక్తుల భద్రత దృష్ట్యా స్థానిక పోలీసుల సహకారంతో శాంతిభద్రతల చర్యలు చేపట్టారు. గ్రామ పెద్దలు, జాతర కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సమ్మక్క--సారలమ్మల ఆశీస్సులు పొందాలని కోరారు. విద్యుత్తు పంచాయతీరాజు రెవెన్యూ వైద్య వివిధ శాఖల అధికారులు మూడు రోజులపాటు జాతరకు వచ్చే భక్తులకు సేవలు అందించనున్నారు విద్యుత్ అధికారులు ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్ కాంతులతో నింపివేశారు పంచాయతీరాజ్ అధికారులు ఎప్పటికప్పుడు జాతరలో చెత్తను తొలగిస్తూ భక్తులకు శానిటేషన్ సౌకర్యాలు కల్పిస్తూ స్నాన ఘట్టాలు ఏర్పాటు చేశారు వైద్య సిబ్బంది భక్తులకు ఉచిత అత్యవసర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేశారు రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తూ ప్రజల ప్రాంగణంలో విధులు నిర్వహించే వారి కోసం హెల్మెట్ల పంపిణీ చేశారు. నేడు సారలమ్మ ను తీసుకు వచ్చేందుకు ప్రత్యేక పోలీస్ బలగాలను సిద్ధం చేశారు.





# సోదా అనిత రామకృష్ణను సన్మానించిన సికింద్రాబాద్ లయన్స్ కమిటీ సభ్యులు

**పరకాల జనవరి 27 ప్రజాజ్యోతి..**
సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ కమిటీ చైర్మన్ నరేంద్ర ఫరక్ వారి బృందం లయన్స్ క్లబ్ కమిటీ సభ్యులైన పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణని లైయన్స్ క్లబ్ పట్ల వారు చేసిన సేవలను కొనియాడుతూ హనుమకొండలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి సన్మానించడం సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సికింద్రాబాద్ సంజయ్ సింగ్, హలో కుమార్ జా, వివేకనందుజా, విజన్, దేవేందర్ సింగ్, నవీన్ చా , రాజేష్ వాల్మీకి తదితరులు పాల్గొన్నారు.



# 14వ వార్డులో గులాబీ జెండా ఎగరడం ఖాయం

**పరకాల జనవరి 27 ప్రజా జ్యోతి..**
పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డ్ అధ్యక్షులు బండి వెంకటేష్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొక్కిరాల దీప్తి రాకేష్ రావు హాజరై మాట్లాడారు.. ఎన్నికల్లో నిర్వహించాల్సిన వ్యూహాలను పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించిన్నట్లు తెలిపారు. ఈ



కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పాడి భగవాన్ రెడ్డి, పట్టణ అధికార ప్రతినిధి ఎండి మక్బూద్ అలీ, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి బియా బాని, పడిదల వెంకన్న, ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి నాగరాజు, దగ్గు రాజేశ్వరరావు, ఎండి మంజూర్ అలీ, ఎండి ఖలీం, గందె అనిత తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా పులుకుర్తి గ్రామ సర్పంచ్



**దామెర, జనవరి 27 (ప్రజాజ్యోతి):**
బాధిత కుటుంబానికి అండగా పులుకుర్తి గ్రామ సర్పంచ్ నిలిచారు. గ్రామంలో ఒక్కరోజే ఒకే వర్గం చెందిన ఇద్దరు వివిధ కారణలతో మృతి చెందడంతో వారి కుటుంబాలను సర్పంచ్ పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని సర్పంచ్ మెంతుల స్వరూప, మాజీ ఉపసర్పంచ్ మెంతులు రాజు తెలిపారు. దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో జిల్లాల అశోక్ తల్లి జిల్లా సాంబ, ఈదునూరి బాబు యొక్క తండ్రి సారయ్య సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగిన అంత్యక్రియలకు సర్పంచ్ పెంచాలని స్వరూప, మాజీ ఉపసర్పంచ్ టీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు మెంతులు రాజు హాజరయ్యారు. బాధిత కుటుంబానికి తాము అండగా ఉండి ఆదుకుంటామని ఆర్థిక సహాయం అందజేశారు. తమ ప్రగాఢ సానుభూతి తెలిపి సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, ముదిగొండ జయప్రకాష్, కాసెట్టి సదానందం వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్రంప్పాడు సమ్మక్క సారలమ్మ జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**ఆత్మకూరు, జనవరి 27 (ప్రజాజ్యోతి):**
మినీ మేడారం గా పిలవపడే అగ్రంప్పాడు సమ్మక్క సారమ్మ జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. మంగళవారం ఆత్మకూరు మండలం అగ్రంపాడులోని సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకున్నారు. అనంతరం సీసీ కెమెరాలు, పార్కింగ్ ప్రదేశాలు తదితర ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పోలీస్ వారి నుండి భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో జరిగిన సంఘటనలు పునారావృతం కాకుండా చూసుకోవాలని స్థానిక ఏసిపి, సీఐలకు సూచించారు. ఈ సందర్భంగా ఈవో ఆధ్వర్యంలో కమిషనర్ ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రంగారెడ్డి తో పాటు, పూజారులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు ప్రయాణం ఎంతో సురక్షితం

**-.-మేడారానికి మహాలక్ష్మి పథకం వర్తిస్తుంది**

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురంలో మేడారం బస్సు సర్వీసులు ప్రారంభించిన ఎమ్మెల్యే**





**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:**
ఆర్టీసీ బస్సులోనే సురక్షితంగా ప్రయాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండల కేంద్రంలో పరకాల డిపో ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడారం తాత్కాలిక డిపోలో బస్సు సర్వీసులను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల కోసం మేడారం వెళ్లేందుకు పరకాల భూపాలపల్లి డిపోలు సంయుక్తంగా బస్సు సర్వీసులను ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యంగా మహిళలకు మహాలక్ష్మి పథకం మేడారం ప్రయాణానికి వర్తిస్తుందని అన్నారు. గణపురం మండల కేంద్రం నుండి 40 బస్సులను నడపడంతో పాటు 120 మంది సిబ్బంది విధుల్లో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ పరకాల డిపో మేనేజర్ జి రాంప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటెమియా, దూడపాక శంకర్, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, బత్తిని శివశంకర్ గౌడ్, రేగురి లక్ష్మారెడ్డి, సుంకరి సుధాకర్ రెడ్డి, దూడపాక పున్నం, కోడెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు గడ్డ మీద గులాబీ జెండా ఎగరడం ఖాయం

**- బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ములుగు జిల్లా అభివృద్ధి జరిగింది**

**- కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ములుగు జిల్లాకు చేసింది శూన్యం**

**- 6 గ్యారెంటీల కార్డు కాదు.. బాకీ కార్డుతో ప్రజల మధ్యకు వెళ్దాం**

**- ములుగు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
ములుగు గడ్డ మీద గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లో మాత్రమే ములుగు జిల్లాలో అభివృద్ధి జరిగిందని బిఆర్ఎస్ పార్టీ ములుగు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ఆరోపించారు. ములుగు జిల్లా కేంద్రంలో సోమవారం ములుగు మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం, ములుగు,జీవంతరావుపల్లి, బండారుపల్లి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ మంత్రి సత్యవతి రాథోడ్,బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై మాట్లాడారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు..పార్టీ శ్రేణులు బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని అన్నారు,రాష్ట్రంలోనే మెజార్టీగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ స్థానాలు గెలుచుకుందని అన్నారు,ఈ మున్సిపాలిటీ ఎన్నికల్లో కారు గుర్తు ఉంటుందని, కేసిఆర్ పాలన కోరుకునే ప్రతి ఒక్కరూ కారు గుర్తు కోసం చూస్తున్నారని,తద్వారా ఇంకా మంచి ఫలితాలు సాధించడం ఖాయమని అన్నారు,కాంగ్రెస్ మోసం మాటలు అమలు సాధ్యం కాని 420 హామీలు ఇవ్వడం ప్రజలు వాటిని నమ్మడం వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో నష్టం జరిగిందన్నారు,ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని అన్నారు, కేసిఆర్ హయాంలో చేసిన అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి వెళ్లి వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం మీద ప్రజల్లో, అలాగే అన్ని వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని అన్నారు, రాష్ట్రంలో మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సాగునీటి కాలువకు గండి అన్నదాతల ఆగ్రహం

**నల్లమాటు వద్ద పదేపదే గండ్లు పెడుతున్న దుండగులు**

**పట్టించుకోని అధికారులు ఎండిపోతున్న పంటలు**

**ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో రుద్రగూడెం స్టేజీ వద్ద రైతుల మహాధర్నా**



**నల్లబెల్లి, జనవరి 27( ప్రజా జ్యోతి):**పంటను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన వేళ సాగునీరు అందక తమ కళ్లముందే చేలు ఎండిపోతుంటే ఆ రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అధికారుల నిర్లక్ష్యం, దుండగుల ఆగడాలకు నిరసనగా నల్లబెల్లి మండల రైతాంగం గర్జించింది.ఏడాదిన్నరలో మూడుసార్లురంగాయచెరువు నుంచి వెళ్లే సాగునీటి కాలువకు నల్లమాటు వద్ద గత 18 నెలల కాలంలో మూడుసార్లు దుండగులు గండి కొట్టారు. కావాలనే ఎవరో కాలువను ధ్వంసం చేస్తున్నా, నీటిని మళ్లిస్తున్నా అటు నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు మండిపడుతున్నారు. యాసంగి పంటలు చేతికి వచ్చే సమయంలో నీరు అందక పొలాలు బీడువారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రుద్రగూడెం స్టేజీ వద్ద సుమారు 250 మంది రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ధర్నా చేపట్టారు. ప్రధాన రహదారిపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.గండి పెట్టిన వారిని కఠినంగా శిక్షించాలి. ?నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.ఎండిపోతున్న పంటలకు పరిహారం చెల్లించాలి అంటూ రైతులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.?ప్రభుత్వం స్పందించాలి గండ్లు పడిన ప్రతిసారీ మొక్కుబడి మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటున్నారని, శాశ్వత పరిష్కారం చూపడం లేదని బాధితులు ధ్వజమెత్తారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, తమ పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# ఆల్ పెన్షనర్స్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:** జిల్లా ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్ డైరీలను మంగళవారం క్యాంపు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బోనాల రాజమౌళి ఆధ్వర్యంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ కు అన్ని విధాల సహకరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గణపురం మండల అధ్యక్షుడు ఊరుగొండ ఉప్పలయ్య గౌడ్ ప్రధాన కార్యదర్శి మార్త వెంకటరమణ జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల రామారావు కార్యవర్గ సభ్యులు రేగూరి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పరశురాంపల్లి సర్పంచ్ ను సన్మానించిన డీఈఓ రాజేందర్

**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:**
గణపురం మండలంలోని పరుశురాంపల్లి సర్పంచ్ ఉడుత సాంబయ్య యాదవ్ ను మంగళవారం డీఈఓ కార్యాలయంలో డిఈవో రాజేందర్ మంగళవారం ఘనంగా సన్మానించారు. విద్యారంగంలో సేవలు అందిస్తూ సర్పంచ్ గా ఎన్నికైన సందర్భంగా డీఈఓ ను సర్పంచ్ సాంబయ్య యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిఇఓ కార్యాలయ అధికారులు సిబ్బంది సాంబయ్య కు శుభాకాంక్షలు తెలిపారు.



# మార్కెట్ గుమస్తాలకు 10 లక్షల రూపాయల సంక్షేమ నిధి

**- చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో అందజేత**



**వరంగల్ సిటీ, జనవరి 27(ప్రజాజ్యోతి):** వరంగల్ వ్యవసాయ మార్కెట్ గుమస్తాలకు చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో 10 లక్షల రూపాయల సంక్షేమ నిధి చెక్కును సోమవారం నగరంలోని చాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీసులో గుమస్తాలకు అందజేశారు. వ్యవసాయ మార్కెట్లో పనిచేసే గుమస్తాలకు అత్యవసర ఆపద సమయంలో ఆదుకోవడానికి ఈ నిధిని ఉపయోగిస్తామని తెలిపారు. పెద్ద మనసుతో చాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు గుమస్తాలకు సంక్షేమ నిధి అందించడం గొప్ప విషయం అని అన్నారు. కార్మికుల పక్షాన ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మరియు పాలక వర్గానికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వ్యాపారుల సంఘం ప్రతినిధులు, గుమస్తాలు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం

**- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** క్రీడల్లో గెలుపోటములు సహజమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బండారు పల్లి జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన క్రీడా పోటీల్లో భాగంగా మంగళవారం విద్యార్థులకు బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ హాజరై క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు మంచి ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులగౌరవాన్ని పెంపొందించాలని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలన్నారు. సమాజంలో చదువే అన్ని సమస్యలకు పరిష్కారం అని, విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం బాదం ప్రవీణ్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు బాదం ప్రవీణ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పక్కాగా అమలు చేయాలి

**పంచాయతీ సామాగ్రి విక్రయంపై స్పందించిన ఎంపీడీవో అద్వైత**



**ఖానాపురం/జనవరి: 27 (ప్రజా జ్యోతి) :** ఖానాపురం మండలం కొత్తూరు గ్రామపంచాయతీలో నిబంధనలు పాటించకుండా పాత వస్తువులు విక్రయించారని పత్రికల్లో వచ్చిన ఘటనపై ఎంపీడీవో అద్వైత మంగళవారం విచారణ చేపట్టారు. విధి నిర్వహణలో జాగ్రత్తలు పాటించకపోవడంపై పంచాయతీ కార్యదర్శిని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు పునరావృతం కాకూడదని సూచించారు. పంచాయతీ కార్యాలయంలో వినియోగం లేని వస్తువుల వివరాలు ఆరా తీశారు. ఇకపై గ్రామపంచాయతీకి సంబంధించిన ఏ విధమైన లావాదేవీలు, ఆస్తుల విక్రయం లేదా నిర్వాహణచర్యలుచేపట్టే ముందు తప్పనిసరిగా గ్రామపంచాయతీ సాధారణ సభ తీర్మానం పొందవలసినదిగా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# మేడారం వెళ్తుండగా ట్రాక్టర్ బోల్తాపలువురికి స్వల్ప గాయాలు

**తప్పిన ప్రమాదం**



**గణపురం ప్రజాజ్యోతి జనవరి 27:** గణపురం మండలం చెల్పూర్ శివారులోని ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపంలో మంగళవారం ట్రాక్టర్ ప్రమాదవశాత్తు బోల్తా పడింది. ఈ ఘటనలో పలువురికి స్వల్ప గాయాలు కాగా పెను ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల ప్రకారం, మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామానికి చెందిన కొందరు ములుగు జిల్లాలోని మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరకు ట్రాక్టర్?లో బయలుదేరారు. ప్రభుత్వ మెడికల్ కాలేజ్ సమీపానికి చేరుకున్న సమయంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న గుంతలోకి దూసుకెళ్లి బోల్తా పడింది ఈ ప్రమాదంలో ట్రాక్టర్?లో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# ఉత్సాహంగా సీఎం కప్ క్రీడలు

**-క్రీడలతోనే సంపూర్ణ ఆరోగ్యం సర్పంచ్ కెలోత్ రాజ్ కుమార్**



**నల్లబెల్లి, జనవరి 27(ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండలంలోని ఆసరవెల్లి గ్రామంలో 'సీఎం కప్' క్రీడలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ కెలోత్ రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ?నిత్యం క్రీడలు ఆడటం వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని, తద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామీణ స్థాయిలోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీసేందుకే ప్రభుత్వం ఇలాంటి పోటీలను నిర్వహిస్తోందని, దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు (పీఈటీ) రవీందర్, ఉపాధ్యాయుడు బిక్షపతి, గ్రామ యువకులు క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# లారీ కారు ఢీ...తప్పిన ప్రాణాపాయం



**వరంగల్ సిటీ, జనవరి 27(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరంలో ఉర్సు బైపాస్ రోడ్డులో ఓ లారీ మరియు కారు ఢీకొన్న ఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. వివరాలలోకెళితే హనుమకొండ నుండి ఐనవోలు మండలం కక్కిరాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు కారులో విధులకు వెళ్తుండగా ఉర్సు బైపాస్ రోడ్డులో గణపతి కాలేజీ సమీపంలో కారు పక్క నుండి గుర్తు తెలియని లారీ ఓవర్ టెక్ చేస్తూ వెళ్తున్న క్రమంలో లారీ వెనుక భాగం కారును బలంగా ఢీ కొట్టింది. దీంతో అదుపు తప్పిన కారు డివైడర్ను ఢీ కొట్టి రోడ్డుకు అవతలివైపుకు పడింది. ప్రమాదం దాటికి కారు నుజ్జు నుజ్జు అయింది. కారులో ప్రయాణిస్తున్న టీచర్లు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను స్థానికుల సహాయంతో కారులో నుండి వారిని బయటికి తీశారు. సమాచారం అందుకున్న మిల్స్ కాలనీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను 108 వాహనంలో వారిని ఆసుపత్రికి తరలించారు. ఘటనపై ఫిర్యాదు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి



**రాయపర్తి జనవరి 27 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని దుబ్బ తండ గ్రామానికి చెందిన బట్టు మురళి(22) అనే యువకుడు పురుగుల మందు సేవించగా చికిత్స పొందుతూ ఎంజీఎం లో మంగళవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై రాజేందర్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దుబ్బ తండాకు చెందిన బట్టు మురళి ఈ నెల 13వ తేదీన మైలారం నుండి దుబ్బ తండా కు వెళ్లే దారిలో కెనాల్ వద్ద పురుగుల మందు తాగి తన స్నేహితుడైన దేదావత్ సిద్ధుకు ఫోన్ చేసి మందు తాగాననీ తెలిపాడని, వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న స్నేహితులు సిద్ధు ,సూర్య ఇద్దరు కలిసి తమ స్కూటీపై తొర్రూర్ సాయి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువెళ్లారని, ఆస్పత్రిలో ఐదు రోజుల చికిత్స అనంతరంమెరుగైన వైద్యం కోసం ఎంజిఎం తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు తెలిపారు. దీంతో దుబ్బ తండాలో వారి కుటుంబాలు విషాదఛాయలు నెలకొన్నాయి. మృతుని తండ్రి రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# వేములవాడ పట్టణం



**వేములవాడ, జనవరి, 27:(ప్రజాజ్యోతి).**
వేములవాడ పట్టణం,ఒకటవ వార్డు నుండి బిజెపిలో,ఇనుగల. పెద్దిరెడ్డి,సమక్షంలో,రాజన్నసిరిసిల్ల,జిల్లాబీజేపీ,అధ్యక్షులు,రెడ్డవేణి. గోపి ,చెన్నమనేని. వికాస్బాబు,రేగుల. మల్లికార్జున్,రాపెల్లి. శ్రీధర్,కొన్నల. రఘుపతి,ఆధ్వర్యంలో,మ్యాకల. చిన్నయ్య,దామెర. మహేష్,మ్యకల. మహేంద్ర,లక్మణ్,శ్రీనివాస్,ప్రశాంత్,రాచర్ల. సునీల్,గుంటి. మధు,చింతలతడేం. జగదీశ్, శివ ప్రసాద్, చిగుళ్ళ.రాజు, జిల్ల. మణి. బీజేపీ పార్టీలోచేరారు.

# రాష్ట్ర వర్క్ బోర్డు చైర్మన్ ను కలిసిన ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ నాయకులు



**ఎల్లారెడ్డిపేట జనవరి 27 (ప్రజా జ్యోతి):**
గంబి రావు పేటమండల కేంద్రానికి కేంద్ర మైనార్టీ శాఖ వారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట ,గంభీరావుపేట మండలానికి వచ్చిన కుట్టుమిషన్లు పంపిణీ కార్యక్రమానికి వచ్చినటువంటి రాష్ట్ర చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్ ను కలిసి సన్మానించిన ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి ,కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే సాహెబ్ ,పాతూరు భూపాల్ రెడ్డి, ముక్క శంకర్ ,సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రవేణి గూడెంలో ముమ్మరంగా రైతు రిజిస్ట్రేషన్లు

**బీర్ పూర్, జనవరి 27 (ప్రజా జ్యోతి):**
బీర్ పూర్ మండల పరిధిలోని చిత్రవేణి గూడెం గ్రామంలో మంగళవారం రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ ప్రక్రియను నిర్వహించారు. స్థానిక వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయించేందుకు గాను, రైతుల నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్ వివరాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు నేరుగా పొందేందుకు ఈ డిజిటల్ ఫార్మర్ ఐడి ఎంతో కీలకమని పేర్కొన్నారు. రైతులు తమ వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వినోద్ మరియు గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి గ్రామ రైతులు పాల్గొన్నారు.



# వల్బాపూర్ యువతకు రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

## రిలయన్స్ బయో ఎనర్జీ అధికారికి వల్బాపూర్ గ్రామపంచాయతీ నుండి వినతి

**ఎల్కతుర్తి జనవరి 27 (ప్రజా జ్యోతి) :**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలంటూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థకు సంబంధిత అధికారికి వినతిపత్రం అందజేశారు. సూరారం గ్రామ పరిధిలో నిర్మాణం పూర్తి చేసుకున్న రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ సంస్థలో వల్బాపూర్ గ్రామానికి చెందిన అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గ్రామపంచాయతీ ప్రతినిధులు కోరారు. గ్రామ యువతకు ఉపాధి కల్పిస్తే నిరుద్యోగుల ఆర్థిక స్థితి మెరుగు పడడంతో పాటు గ్రామాభివృద్ధికి కూడా దోహదపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ, స్థానిక పరిశ్రమలు గ్రామ యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గ్రామ పరిధిలోని నిరుద్యోగ సమస్యకు పరిష్కారంగా సంస్థ యజమాన్యం సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత శ్రీనివాస్, ఉపసర్పంచ్ అంబాల అనిల్ కుమార్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ కెనాల్‌లో ఒకే రోజు రెండు మృతదేహాలు లభ్యం

**శంకరపట్నం, జనవరి 27 (ప్రజా జ్యోతి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని కాకతీయ కెనాల్?లో మంగళవారం ఒకే రోజు రెండు మృతదేహాలు లభ్యమవడం కలకలం రేపింది. శంకరపట్నం మండలం కరీంపేట గ్రామానికి చెందిన సాదుల అనిల్ అనే యువకుడు వ్యవసాయ పనులు పూర్తి చేసుకుని ఎస్ఆర్ఎస్పీ కాకతీయ కెనాల్ వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు కెనాల్?లో పడిపోయి గల్లంతయ్యాడు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి రెండు రోజులుగా గాలింపు చర్యలు చేపట్టగా, మంగళవారం ఆయన మృతదేహం కెనాల్‌లో లభ్యమైంది. అదే రోజు చిగురుమామిడి మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన కక్కెర వివేక్ అనే యువకుడి మృతదేహం కూడా కాకతీయ కెనాల్‌లో లభ్యమైనట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.





# లక్ష్మీ నగర్ సమస్యల పరిష్కారానికి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

## - సీసీ రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై చర్యలు



**రామగిరి, జనవరి 27 (ప్రజాజ్యోతి) :**
లద్నాపూర్ (లక్ష్మీ నగర్) ప్లాట్ లలో సమస్యల పరిష్కారానికి అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన చేసి సీసీ రోడ్లు, డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నాపూర్ ప్లాట్లు (లక్ష్మీ నగర్) అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక దృష్టి సారించారు. ఇటీవల సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కలిసి లక్ష్మీ నగర్‌లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్‌కు విన్నవించారు. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ లక్ష్మీ నగర్ కాలనీలో స్వయంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. అనంతరం ఈ నెల 21న బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులతో కలిసి లక్ష్మీ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుదీకరణ, డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఈఈ టి. శంకర్, రామగిరి పంచాయతీ రాజ్ శాఖ ఏ.ఈ వరలక్ష్మి, మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి నిత్య లక్ష్మీ నగర్ ప్లాట్లను సందర్శించి సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కాలనీలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. లక్ష్మీ నగర్ ఫ్లాట్స్‌లో మొత్తం 650 ఇంటి స్థలాలు ఉండటంతో, కాలనీ మొత్తం పరిధిలో పూర్తిస్థాయిలో సీసీ రోడ్ల నిర్మాణానికి అవసరమైన అంచనా వ్యయాన్ని సిద్ధం చేసి సమర్పించాలని పంచాయతీ రాజ్ శాఖ ఈఈ టి. శంకర్, ఏఈ వరలక్ష్మిలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. లక్ష్మీ నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు తీసుకుంటున్న ఈ చర్యలతో త్వరలోనే కాలనీ అభివృద్ధి వేగవంతం కానుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.